# డంపింగ్ యార్డుకు స్థలం గుర్తించండి

- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

పెద్దఅంబర్‌పేట, డిసెంబర్ 23: డంపింగ్ యార్డు కోసం 20 ఎకరాల స్థలం గుర్తించాలని ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి ఆదేశించారు. శనివారం మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశం పెద్దఅంబర్‌పేటలోని తారా కన్వెన్షన్‌లో చైర్ పర్సన్ చెవుల స్వప్న అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పట్టణంలో పరిశుభ్రత, వీధి దీపాలు, రోడ్లపై గుంతలు పూడ్చుట, మురుగు కాల్వలు శుభ్రం చేయడం తదితర పనులకు ప్రాధాన్యం కల్పించి నెలలో మార్పు తీసుకురావాలని చెప్పారు. అభివృద్ధి పనుల కోసం రూ.100 కోట్లు మంజూరు చేయాలని లేఖ రాశామని తెలిపారు. సమావేశంలో 17 అంశాలను చర్చించి తీర్మానించారు. సమావేశంలో వైస్ చైర్‌పర్సన్ చామ సంపూర్ణారెడ్డి, కమిషనర్ రవీందర్‌రెడ్డి, తహసీల్దార్ రవీందర్ దత్తు, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, వివిధ విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కళాశాలను పరిశీలించిన ఎమ్మెల్యే



కళాశాలలో సమస్యలను తెలుసుకుంటున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్‌టౌన్, డిసెంబర్ 23: షాద్‌నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మౌలిక వసతులను కల్పించాలని సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సూచించారు. శనివారం కళాశాలను పరిశీలించారు. మౌలిక వసతులకు సంబంధించిన వివరాలను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రభుత్వ కళాశాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలన్నారు. కళాశాలలో నీటి సమస్యను పరిష్కరించేలా వెంటనే చర్యలు తీసుకోవాలని, కళాశాలలో పారిశుధ్య పనులు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్‌కు సూచించారు. కళాశాలలో ఉత్తీర్ణత శాతం పెంచేలా అధ్యాపకులు కృషి చేయాలన్నారు.కళాశాల అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

## ఏసు బోధనలు అనుసరణీయం



సెమీ క్రిస్మస్ వేడుకల్లో చిన్నారుల నాటక ప్రదర్శన

పెద్దఅంబర్‌పేట, డిసెంబర్ 23: ఏసు బోధనలు లోకానికి అనుసరణీయమని కౌన్సిలర్ గీతా వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. మున్సిపాలిటీ పరిధి తట్టిఅన్నారంలో బేతెస్త బాప్టిస్ట్ చర్చి మినిస్ట్రీస్ పాస్టర్ సుధాకర్, ఎస్తేరు రాణి ఆధ్వర్యంలో గీతారెడ్డి సహకారంతో సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. పలువురు క్రైస్తవులకు దుస్తులు పంపిణీ చేశారు. అనంతరం కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో హయత్‌నగర్ సహకార సంఘం చైర్మన్ చామ కృష్ణారెడ్డి, పార్టీల నాయకులు విజయ్‌శేఖర్‌రెడ్డి, చిరంజీవి, పాస్టర్లు శ్యామ్‌సుకుమార్ రాజ్, రామకృష్ణ, ప్రభాకర్, ప్రభావతి పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలి



మల్లారెడ్డిగూడలో జయంతి వేడుకల్లో పాల్గొన్న ప్రజలు

షాబాద్, డిసెంబర్ 23: మండల పరిధిలోని మల్లారెడ్డిగూడ, ఎర్రోనిగూడ గ్రామాల్లోని హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మల్లారెడ్డిగూడ, ముద్దెంగూడ గ్రామాల సర్పంచ్‌లు చందిప్ప జంగయ్య, కుర్వ జయమ్మ ఉప సర్పంచ్ శ్రీను, నాయకులు బాల్‌రాజ్, గోపాల్, గోవర్ధన్‌రెడ్డి, వెంకటయ్య, మాధవరెడ్డి, రాజు, నర్సింహులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ కార్యాలయానికి క్రిస్మస్ దుస్తులు

చేవెళ్లటౌన్, డిసెంబర్ 23: రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం క్రిస్మస్ పండుగకు దుస్తులను పంపిణీ చేస్తున్నది. ఇందులో భాగంగా వారం రోజుల ముందే చేవెళ్ల తహసీల్దార్ కార్యాలయానికి దుస్తులు చేరాయి. నియోజకవర్గంలోని చేవెళ్ల, షాబాద్, నవాబ్ పేట్, శంకర్‌పల్లి, మొయినాబాద్ మండలాలకు పంపిణీ చేయనున్నారు. మండలానికి 200 చొప్పున, డివిజన్‌కు 1000 ప్యాకెట్లు వచ్చాయని అధికారులు తెలిపారు.

**CHANGE OF NAME**
Old Name **PALAKKAGARI SAROJINI DEVI** W/o. **PALAKKAGARI VENKATA RAMANAIAH, Age: 55 Years,** New Name **PALAKKAGARI SAROJINI** W/o. **PALAKKAGARI VENKATA RAMANAIAH** H.No: 199/P, MIG, HUDA Colony, Nallagandla, Serilingampally, Rangareddy Dist, Telangana State. Ph: 9866987081

# రాజీమార్గాన్ని మించిన రాచమార్గం లేదు



ఇబ్రహీంపట్నం : లోక్‌అదాలత్‌లో మాట్లాడుతున్న డీసీపీ శ్రీనివాస్

ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 23 : రాజీమార్గాన్ని మించిన రాచమార్గం మరొక్కటి లేదని, ప్రజలు రాజీమార్గాన్నే ఎంచుకోవాలని మహేశ్వరం డీసీపీ శ్రీనివాస్ అన్నారు. శనివారం జాతీయ మెగా లోక్‌అదాలత్‌లో భాగంగా మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం బాలాజీ గార్డెన్‌లో ఫ్రీ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని ప్రిన్సిపల్ సీనియర్ సివిల్‌జడ్జి శ్రీదేవి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కక్షిదారులు రాజీమార్గాన్ని ఎంచుకుంటే సమయం ఆదా అవుతుందని అన్నారు. ఇరుపక్షాలకు సత్వర న్యాయం లభిస్తుందన్నారు. లోక్ అదాలత్‌లో శనివారం 622 కేసులు పరిష్కరించినట్లు తెలిపారు. సీనియర్ సివిల్‌జడ్జి శ్రీదేవి మాట్లాడుతూ..రాజీమార్గంతోనే ఎంతో మేలు జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి యశ్వంత్‌సింగ్, ఏసీపీ శ్రీనివాస్‌రావు, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వరలక్ష్మి పాల్గొన్నారు.

**లోక్ అదాలత్‌లో 220 కేసులు పరిష్కారం**

చేవెళ్లటౌన్ : లోక్ అదాలత్‌లో 220 కేసులు పరిష్కరించినట్లు రిటైర్డ్ సీనియర్ సివిల్ జడ్జి సాంబశివరావు అన్నారు. చేవెళ్ల మండల కేంద్రంలోని జూనియర్ సివిల్ కోర్టు ఆవరణలో లోక్ అదాలత్ నిర్వహించారు. కేసుల పరిష్కారంతో పాటు రూ.5.21 లక్షల జరిమానా విధించినట్లు తెలిపారు. కార్యక్రమంలో చేవెళ్ల ట్రాఫిక్ సీఐ సైదులు, ఎస్‌ఐ విఠల్ రెడ్డి, కోర్టు, పోలీసులు సిబ్బంది మల్లేశ్, కవిత పాల్గొన్నారు.

## మహిళల ఉచిత ప్రయాణాన్ని సవరించాలి

ఇబ్రహీంపట్నంరూరల్, డిసెంబర్ 23 : మహాలక్ష్మి పథకం కింద కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం విషయంలో సవరణలు చేయాలని డీఎస్పీ నాయకులు రవీందర్, భవాని శేఖర్ ఆధ్వర్యంలో శనివారం తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. తెల్లరేషన్ కార్డు కలిగిన మహిళలకు మాత్రమే ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలన్నారు. నెలకు లక్ష రూపాయల వేతనాలు తీసుకుంటున్న ప్రభుత్వ మహిళా ఉద్యోగులకు కూడా ఉచిత ప్రయాణం సరికాదన్నారు. ఆర్టీసీ ఉచిత ప్రయాణం వల్ల ఆటో డ్రైవర్లు ఇబ్బందులకు గురవుతున్నందున ప్రభుత్వం వారిని ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో రాజు, సురేందర్, బాబురావు, శ్రీకాంత్, చక్రపాణి, నాగార్జున పాల్గొన్నారు.

## క్రిస్మస్ కానుకలు అందజేత



క్రిస్మస్ కానుకలు అందజేస్తున్న ఎంపీపీ కోట్ల ప్రశాంతిమహేందర్‌రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ మధు

షాబాద్, డిసెంబర్ 23: కులమతాలకు అతీతంగా అందరూ కలిసిమెలిసి ఉండాలని ఎంపీపీ కోట్ల ప్రశాంతి అన్నారు. శనివారం షాబాద్ మండల పరిధిలోని మద్దూర్ రాక్ చర్చిలో క్రైస్తవులకు క్రిస్మస్ కానుకలు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...గత బీఆర్ఎస్ ప్రభుత్వం నుంచి సర్వమత సమానత్వం పాటిస్తునట్లు తెలిపారు. క్రిస్మస్ కానుకలతో నిరుపేద క్రైస్తవ కుటుంబాల్లో సంతోషం కనిపిస్తున్నదన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ మధు, ఆయా గ్రామాల చర్చీల పాస్టర్లు జయకర్, లింగం, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదుకోవడమే రాధాకృష్ణ ట్రస్టు లక్ష్యం



ఆర్థిక సాయం అందజేస్తున్న జడ్పీటీసీ దశరథ్‌నాయక్

కడ్తాల్, డిసెంబర్ 23 : మండలంలో ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడమే రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్టు లక్ష్యమని కడ్తాల్ జడ్పీటీసీ, ట్రస్టు చైర్మన్ జర్పుల దశరథ్‌నాయక్ అన్నారు. ఇటీవల మండల పరిధిలోని మైసిగండి గ్రామానికి చెందిన సోనీ, సక్రూనాయక్, పవన్‌నాయక్, ఆచామీ, నాజీ, ముద్విన్ గ్రామానికి చెందిన కుమ్మరి మల్లయ్య, కావటి వెంకమ్మ, ఏక్వాయిపల్లి గ్రామానికి చెందిన దొడ్లపాటి రాములమ్మ, గోవిందాయిపల్లి గ్రామానికి చెందిన ప్రసాద్ వివిధ కారణాలతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న జడ్పీటీసీ శనివారం ఆయా గ్రామాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులతో బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఐదు వేల చొప్పున రూ.45 వేలు ఆర్థిక సాయం అందజేశారు. అదే విధంగా కడ్తాల్ గ్రామానికి చెందిన ఈరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి ఇంటి నిర్మాణానికి ఉప సర్పంచ్ రామకృష్ణ రూ.10 వేలు ఆర్థిక సాయం అందించారు.

## శ్రీరాములవారి స్వర్శ అక్షతలు వితరణ



అక్షతలు పంపిణీ చేస్తున్న పండితులు

శంకర్‌పల్లి డిసెంబర్ 23 : అయోధ్యలో రామ మందిరం నిర్మించడం చారిత్రాత్మకమని సామాజిక సమరసత విభాగ కో కన్వీనర్ దామోదర్‌రెడ్డి అన్నారు. శనివారం శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ పరిధిలోని శ్రీరామ మందిరంలో అయోధ్య శ్రీరాముల వారి స్పర్శ అక్షితలు గ్రామ గ్రామానికి పంపిణీ చేశారు. కార్యక్రమంలో రంగనాథ్ ఖాండ, నాగిరెడ్డి, ప్రకాశ్‌గుప్తా, కవ్వగూడెం శ్రీనివాస్, ప్రతాప్‌రెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ప్రభుత్వానికి అన్ని మతాలు సమానం

వికారాబాద్, డిసెంబర్ 23 : ప్రభుత్వానికి అన్ని మతాలు సమానమేనని, ఆయా మతాల పండుగలకు చేయూతనిస్తున్నదని వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల అన్నారు. శనివారం వికారాబాద్ పట్టణంలోని బసంత్ ఫంక్షన్‌హాల్‌లో ప్రభుత్వం తరపున కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..అసెంబ్లీ స్పీకర్, వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ దృష్టికి తీసుకెళ్లగా.. ఈసారి ఏకంగా 2,500 కిట్లు వచ్చేలా చర్యలు తీసుకున్నారని తెలిపారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ బైండ్ల విజయ్ కుమార్, కౌన్సిలర్ సుధాకర్ రెడ్డి, ఆర్డీవో విజయ కుమారి, కౌన్సిలర్లు మాలే గాయత్రి, దేవి రెడ్యానాయక్, ప్రభాకర్ రెడ్డి, చందర్ నాయక్, వేణుగోపాల్ రెడ్డి, మురళి, కమిషనర్ జాకీర్ అహ్మద్, ఎంపీపీ చంద్రకళ, అధికారులు పాల్గొన్నారు.

## సంక్షేమ కార్యక్రమాలకు ప్రభుత్వం పెద్దపీట



క్రిస్మస్ బహుమతులను అందజేస్తున్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

తాండూరు, డిసెంబర్ 23 : సంక్షేమ కార్యక్రమాలకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్‌రెడ్డి అన్నారు. శనివారం తాండూరు పట్టణ కేంద్రంలోని వైట్ ప్యాలెస్‌లో క్రిస్మస్ పండుగ సందర్భంగా క్రైస్తవులకు క్రిస్మస్ కానుకలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ నిరుపేద క్రైస్తవులకు ప్రభుత్వం క్రిస్మస్ బహుమతులను అందిస్తున్నదన్నారు. ప్రభుత్వం అన్ని మతాలు, కులాలను సమానంగా గౌరవిస్తున్నదన్నారు. అనంతరం కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ రాజూగౌడ్, తాండూరు మున్సిపల్ చైర్‌పర్సన్ స్వప్న, కౌన్సిలర్లు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.